క్లుప్తంగా

మహాత్ముడి విగ్రహావిష్కరణ



ఆవిష్కరించిన గాంధీ విగ్రహం

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని నయాబజార్ హైస్కూల్‌లో 1978–79 పదో తరగతి పూర్వ విద్యార్థులు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గురువారం మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విగ్రహావిష్కరణతో పాటు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని కూడా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంఘం అధ్యక్షుడు మునగాల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి లగడపాటి రామారావు, కోశాధికారి వంకాయల రమేష్, బి.దుర్గాప్రసాద్, సత్యం బాబు, నూనె హన్మంతరావు, గుర్రెపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన కార్పొరేటర్



సీఎంతో కార్పొరేటర్ రఫీదా, ముస్తఫా

ఖమ్మంమయూరిసెంటర్: వైరా సభలో సీఎం రేవంత్‌రెడ్డిని నగరంలోని 57వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ రఫీదా బేగం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ ముస్తఫాలు మర్యాదపూర్వకంగా కలిశారు.

రెండో రోజుకు చేరిన దీక్ష

నేలకొండపల్లి: నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా ఎగ్జిట్, ఎంట్రీ కోసం రెండో రోజు ఎం.రోశయ్య, నరేష్, వాజీద్, అబ్దుల్, పచ్చా కృష్ణ, కిషోర్, వెంకటేశ్వర్లుతో పాటు మరికొంత మంది నిరసన దీక్షను చేపట్టారు. ఈ దీక్షకు పలు రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. విలువైన భూములను అప్పగించిన రైతులు హైవే ఎక్కే అర్హత లేదా అని ప్రశ్నించారు. చరిత్ర కలిగిన ప్రదేశాలు, వ్యాపార కేంద్రంగా ఉన్న నేలకొండపల్లి వద్ద తప్పకుండా ఎగ్జిట్ ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ఎంట్రీ, ఎగ్జిట్ ఇచ్చేంత వరకు తమ పోరాటం ఆగదని, అవసరమైతే దశల వారీగా పోరాటాలు చేస్తామన్నారు. శిబిరానికి సీపీఎం, ఆప్, కాంగ్రెస్, బీఆర్ఎస్, మాస్‌లైన్ పార్టీ నాయకులు తదితరులు సంఘీభావం ప్రకటించారు.

ఆటో, బైక్ ఢీ..

- ఇద్దరికి తీవ్ర గాయాలు

నేలకొండపల్లి: ఆటో, బైక్ ఢీకొనగా ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని మోటాపురం గ్రామానికి చెందిన ఏలూరు శ్రీనివాసరావు, ఏలూరు కోటేశ్వరరావులు బైక్‌పై గురువారం ఖమ్మం వెళ్తున్నారు. ఈక్రమంలో గ్రామంలోని చెరువు కట్ట వద్ద మూలమలుపు దాటుతుండగా ఎదురుగా ఆటో వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్ల వలన కనిపించకపోవడంతో ఢీకొనగా.. వారిద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు క్షతగాత్రులను ఖమ్మంకు తరలించారు.

బీటెక్ విద్యార్థికి ఆర్థిక సాయం



నగదు అందిస్తున్న క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు

ఖమ్మంగాంధీచౌక్: ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థికి లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యాన గురువారం రూ.15 వేల నగదును అందించారు. నగరంలోని గట్టయ్యసెంటర్‌లోని లయన్స్ భవన్‌లో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం బోనకల్ రోడ్‌లోని మానసిక వికలాంగుల కేంద్రానికి బియ్యం, నిత్యావసరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు డాక్టర్ రాఘవరెడ్డి, పూర్ణచందర్ రావు, మల్లిఖార్జున్ రావు, విశ్వేశ్వరరావు, క్రిష్టారెడ్డి, దుర్గా నాగేశ్వరరావు, లక్ష్మణ్‌రావు, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	మిస్టర్ బచ్చన్
వినోద	ఆయ్
సాయిరాం	తంగలాన్
ఆదిత్య	కమిటీ కుర్రోళ్లు
సీఎస్ సినీ గెలాక్సీ	డబుల్ ఇస్మార్ట్

- ఖమ్మంగాంధీచౌక్



78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాలయాలల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహనీయుల త్యాగనిరతిని కొనియాడారు. ఈమేరకు పలువురిని సన్మానించారు.

– సాక్షి నెట్‌వర్క్

పండుగలా పంద్రాగస్టు..



పరేడ్ మైదానంలో హార్వెస్ట్ స్కూల్ విద్యార్థినుల నృత్య ప్రదర్శన



స్వాతంత్య్ర సమరయోధులను సన్మానిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, పక్కన కలెక్టర్, సీపీ



ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలో పాల్గొన్న మేయర్ నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, ఉద్యోగులు



వేడుకలకు హాజరైన ప్రజాప్రతినిధులు



కూసుమంచి: మంత్రి క్యాంపు కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న ఎంపీ రఘురాంరెడ్డి



ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ జిల్లా కార్యాలయంలో..



ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న వ్యాపారులు, ఉద్యోగులు



తిరుమలాయపాలెం: ఎంపీడీఓ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సిలార్ సాహెబ్



కామేపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు



ఖమ్మంమయూరిసెంటర్: జిల్లా ఆల్ కార్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



ఖమ్మంఅర్బన్: గొల్లగూడెం మదర్సాలో వేడుకలు



ఖమ్మంవైద్యవిభాగం: మెడికల్ కళాశాలలో జెండా ఎగువ వేస్తున్న ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు



ఖమ్మంమయూరిసెంటర్: గాంధీ పార్క్‌లో సెల్యూట్ చేస్తున్న మేయర్ నీరజ, కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ



బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



ఖమ్మంవన్‌టౌన్: మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో..



ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్‌లో..



ఖమ్మం మామిళ్లగూడెం: మదర్సా దారుల్ ఉలూంలో జెండావిష్కరణ..



ఖమ్మంమయూరిసెంటర్: కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో..



దానవాయిగూడెంలోని జ్యోతిరావుపూలే బీసీ వెల్ఫేర్ గురుకులం విద్యార్థినుల ప్రదర్శన



ముస్లిం, క్రిస్టియన్, హిందూ, జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు



ఖమ్మం మామిళ్లగూడెం: కార్పెంటర్ల అసోసియేషన్ కార్యాలయంలో..



ఖమ్మంక్రైం: రిటైర్డ్ ఎక్సైజ్ ఉద్యోగులను సత్కరిస్తున్న దృశ్యం



తిరుమలాయపాలెం: పీహెచ్‌సీలో ల్యాబ్ టెక్నీషియన్‌ను సన్మానిస్తున్న డాక్టర్ కృపా ఉషశ్రీ

అక్రమ అరెస్టులకు నిరసన



నిరసన తెలుపుతున్న న్యూడెమోక్రసీ నాయకులు

ఖమ్మంరూరల్: సీతారామ ప్రాజెక్ట్ డిజైన్ మార్చడాన్ని నిరసిస్తూ శాంతియుతంగా సీఎం రేవంత్‌రెడ్డిని కలవడానికి వెళ్తున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు మధు, నాగేశ్వరరావును అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పార్టీ మండల కార్యదర్శి శీలం సుదర్శన్ తెలిపారు. గురువారం జలంగంనగర్‌లో జరిగిన నిరసన ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతాలకు గోదావరి జలాలను అందించాలని, రోళ్లపాడు చెరువును రిజర్వాయర్‌గా చేసి బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మార్చి ఏజెన్సీ మండలాలకు సాగునీరు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.ఉప్పలయ్య, మధు, గోపి, ఈ.లింగన్న, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు..

నేలకొండపల్లి: అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అణచలేరని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడికత్తుల రామదాసు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా పంచాయతీ వర్కర్లు, ఆశా కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యలను వివరించేందుకు వీలు లేకుండా ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని, కనీస వేతనాల చట్ట ప్రకారం వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేయిస్తుందన్నారు. ప్రజా ఉద్యమాలను అణచివేయాలని చూసిన ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ రహిముతుల్లా, పొట్టపింజర బాబు, జ్యోతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి



పాటలు పాడుతున్న గాయకులు

ఖమ్మంగాంధీచౌక్: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా స్వర మాధురి కల్చరల్ యూనిట్ ఆధ్వర్యాన గురువారం రాత్రి స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి కార్యక్రమం ప్రేక్షకులను అలరించింది. కల్చరల్ యూనిట్ అధ్యక్షుడు ఆదిరాజు పురుషోత్తమరావు ఆధ్వర్యాన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన గాయనీ, గాయకులు అలనాటి తెలుగు చలన చిత్రాల మధురమైన గీతాలను పాడారు. స్వాతంత్య్ర పోరాటానికి సంబంధించిన పాటలను పాడి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కమేడియన్ మొగిలి గుణకర్ చేసిన ఎంటర్‌టైన్‌మెంట్ ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించింది. అంతేకాక గాయకులు వీవీ రెడ్డి, శేఖర్‌బాబు, ప్రకాష్, గణపతిరాజు, జాఫర్ తదితరులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యూనిట్ ప్రతినిధులు జల్లా లక్ష్మీనారాయణ, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు బచ్చోడులో విద్యుత్ వినియోగదారుల సదస్సు

తిరుమలాయపాలెం: మండలంలోని బచ్చోడు విద్యుత్‌శాఖ కార్యాలయంలో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏఈ శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారులు విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు చేయొచ్చని పేర్కొన్నారు.

అత్యాశతో అసలుకే ఎసరు..!

- సులువుగా సంపాదించాలని పరుగులు
- తీరు మారక నష్టపోతున్న జనం
- అప్రమత్తం చేస్తున్న పోలీస్ యంత్రాంగం

నేలకొండపల్లి: ఆన్‌లైన్‌లో సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆశతో పలు రకాల యాప్‌ల్లో రూ.లక్షలు పెట్టుబడులు పెడుతున్నారు. సైబర్ మోసాలు, ఆన్‌లైన్ పెట్టుబడులపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు, బ్యాంకర్లు హెచ్చరిస్తున్నా.. పట్టించుకోకుండా చిరు వ్యాపారులు, వ్యవసాయ కూలీలు మొదలు.. బడా వ్యాపారుల దాకా అత్యాశతో అప్పు చేసి మరీ పెట్టుబడి పెడుతున్నారు. డబ్బులు రెట్టింపు అవుతాయని ఒకరు, గోల్డ్ స్కీంలో బోనస్ వస్తుందని మరొకరు, తక్కువ ధరకు బంగారం వస్తుందని ఇంకొకరు ఇలా అనేక రకాలుగా ఆశ కల్పించడంతో అసలుకే మోసం అవుతుంది. నేలకొండపల్లి కేంద్రంగా సాగిన దందాలో దాదాపు రూ.10 కోట్ల వ్యాపారం జరగిందంటే మోసాలు ఏ విధంగా జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.

గోల్డ్ స్కీంతో ఘరానా మోసం..



వాటర్ ట్యాంక్‌పై నిరసన తెలుపుతున్న బాధితులు(ఫైల్)

మండలంలోని గువ్వలగూడెంలో గోల్డ్ స్కీం పేరుతో ప్రజలను మరోమారు మోసం చేశారు. కట్టిన డబ్బులకు బోనస్ ఇస్తామని కోరితే నగదు లేదా బంగారం అందిస్తామని చెప్పడంతో గ్రామంలో 15 మంది బాధితులు అందిన కాడికల్లా అప్పులు తెచ్చి స్కీంలో చేరారు. చివరకు గడువు తీరాక సంస్థ నిర్వాహకులు చేతులెత్తేయడంతో తమకు న్యాయం చేయాలని ఈ ఏడాది ఫిబ్రవరిలో బాధితులు వాటర్ ట్యాంక్ ఎక్కి ఆందోళన చేశారు. తాజాగా నేలకొండపల్లి పోలీసులను కూడా ఆశ్రయించారు. ఈ విషయంలో సంస్థ నిర్వహకులపై రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల పలు కేసులు నమోదైనట్లు తెలిసింది.



నేలకొండపల్లిలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ప్రత్యేక సమావేశాలు..

ఈ ఆన్‌లైన్ యాప్‌లో ప్రజలను చేర్పించేందుకు నిర్వాహకులు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తారు. సామాన్య కూలీలు, రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు ఇలా అనేక వర్గాలకు చెందిన వారు యాప్‌లో ఉన్నారంటే మోసపూరిత హామీలు ఏవిధంగా ఉన్నాయో గ్రహించవచ్చు. గడువు తీరినప్పటికీ డబ్బులు చెల్లించకపోవడంతో యాప్ దందా వెలుగులోకి వచ్చింది. బాధితులు స్థానిక పోలీసులను ఆశ్రయించగా యాప్ దందాను కొద్దికాలంలోనే అరికట్టేందుకు చర్యలు చేపట్టారు.కాగా, యాప్ నిర్వాహకులు ముగ్గురిపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

తక్కువ ధరకే బంగారమని..

గ్రామాల్లో కొత్త వ్యక్తులు వచ్చి తక్కువ ధరకు బంగారం వస్తుందని మాయమాటలు చెప్పడంతో అప్పు చేసి మరీ కొంటున్నారు. తీరా చూస్తే అది నకిలీది అయి బోరుగా విలపిస్తున్నారు. ఇలా మండలంలో రూ.5 లక్షలతో నకిలీ బంగారం కొన్నట్లు సమాచారం. పోలీసులు కొత్తవారి వద్ద ఎలాంటి వస్తువులు కొనుగోలు చేయొద్దని చెప్పినా వినడం లేదు.

డబ్బులు ఊరికే ఎవరూ ఇవ్వరు..



ఉచితంగా డబ్బులు ఎవరూ ఇవ్వరు. పెద్ద మొత్తంలో వడ్డీ ఆశ చూపుతున్నారంటే.. ఇందులో ఏదో మతలబు ఉందని గ్రహించాలి. ఆన్‌లైన్ యాప్‌లలో పెట్టుబడులు పెట్టి మోసానికి గురైన సంఘటను చూస్తూనే ఉన్నాం. పోలీసు శాఖ ఆధ్వర్యాన అవగాహన సదస్సులు, విస్తృత ప్రచారం చేస్తున్నాం.

– పి.సంతోష్, ఎస్సై నేలకొండపల్లి

ఫొటోగ్రాఫర్‌కు పురస్కారం



ఫొటోగ్రాఫర్ సంపత్‌కుమార్



పురస్కారానికి ఎంపికైన ఫొటో

ఖమ్మంఅర్బన్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆధ్వర్యాన పలు విభాగాల్లో ఫొటోగ్రఫీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఖమ్మానికి చెందిన ప్రముఖ ఫొటోగ్రాఫర్ చావా సంపత్‌కుమార్ తీసిన చిత్రాలకు నేచర్ వైల్డ్‌లైఫ్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభా పురస్కారం లభించింది. ఈ పోటీల్లో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఫొటోగ్రాఫర్లు పాల్గొనగా.. యూనివర్సిటీ ఉపకులపతి కె.గంగాధర్‌రావు విజేతలను గురువారం ప్రకటించారు. ఈ నెల 19వ తేదీన యూనివర్సిటీలో జరిగే కార్యక్రమంలో సంపత్ ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈ సందర్భంగా సంపత్‌ను పలువురు అభినందించారు.